# జీవియస్ వ్యాసాలు

**ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం**

'తెలుగు సాహితి'

హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయం

ప్రచురణ

**శ్రీ వాణి ప్రచురణలు**

హైదరాబాదు 500 044.

**G V S Vyasalu**
Literary Essays
by Prof. **G.V. Subrahamanyam**, M.A., Ph.D.,
'Telugu Sahiti' (Department og Telugu)
University of Hyderabad
Central University (P.O)
Hyderabad - 500 134

Dedicated to **Dr. J. Bapu Reddi,** I.A.S.
First Edition : March, 1993

Copies : 1000

Price : Rs. 25/-

Cover design : **Sri Gopi**

Published by :
**Srivani Publications**
Sri vani, 1-8-702/105
Nallakunta, Hyderabad - 500 044.
Ph: 663275

For Copies

1. **Visalandhra Publishing House**
   4-1-435, Vigan Bhavan
   Bank Street, Hyderabad 500 001
2. **Yuva Bharathi**
   (Literary and Cultural Organisation)
   Andhra Saraswatha Parishath Buildings,
   Tilak Road, Hyderabad -500 001

3. **Smt. G. Suseela**,
   srivani, 1-8-702/105, Nallakunta,
   Hyderabad -500 044

Printed at :
**Vipla Computer Services,**
Nallakunta, Hyderabad -44
Ph: 66 74 76

# అంకితం

స్వీకర్త　　　　　　　　వ్యాసకర్త

నిరంతర కవితా కళా తపస్వి
భావుకతా సీమను దర్శించిన యశస్వి
జీవన తత్త్వచింతనలో మనస్వి
స్నేహానికి ప్రాణమిచ్చే హిత శ్రీ
మంచికి మారుపేరు రస శ్రీ
డాక్టర్ జె.బాపురెడ్డి, ఐ.ఎ.యస్. గారికి
మొక్కవోని యిన్నేళ్ళ మన చెలిమికి
తీపి కానుకగా
ఈ రచన
జీవియస్

# చెలిమి కానుక

ఈ నాటిదా బాపురెడ్డిగారితో నా స్నేహం
నిండుగా నలభై యేళ్ళు విప్పారినై
వికాసశీలితో చెలమి వికాసాన్నే అందిస్తుంది
చేదును మింగి చిరునవ్వును అందించే
స్నేహశీలితో పొత్తు శ్రేయస్సునే కలిగిస్తుంది.

రెక్కలు కట్టుకొని ఎగురుతున్నాను గతంలోకి
రేకులు విప్పుకుంటున్న కవితా స్మృతుల్లోకి
నిజాం కళాశాల సాలార్‌జంగ్ సభాభవనంలో
నిప్పురవ్వల్లాంటి యువకులు కవితలతో
నిత్య కవి సమ్మేళనాలు సాగిస్తున్నప్పుడు
'సాగుమా ఓ నీల మేఘమా' అని సినారె కోకిల
సరికొత్త మేఘసందేశం వినిపిస్తున్నప్పుడు
'ఎకనామిక్స్ సుందరి' వాఙ్మయ శిల్పానికి బాపురె
ఎక్స్‌ప్రెషన్ కోసం ఎదురు చూస్తున్నప్పుడు
కవిత సాక్ష్యంగా,కలం గళం సాక్ష్యంగా
ఆంధ్రాభ్యుదయోత్సవాల అశేష జనం సాక్ష్యంగా
తెరవెనుక, వేదికమీద లాస్యం చేసే అభ్యుదయవాణి సాక్ష్యంగా
ఈ జన్మకు స్నేహితులమయ్యాం
ఎన్ని జన్మల అనుబంధాలనో ఒక్కసారి కలబోసుకున్నాం
మన స్నేహం కవిత !
మన హృది సాహితి !!

ఇంటర్‌లోనే కవితారాగం కన్నుల్లో
ఎర్రజీరల భావచిత్రాలు గీస్తున్నప్పుడు
రాకెట్ రాయబారాలు లయాత్మకంగా
రంగంమీద ఋతుగీతాల కలలు పొంగిస్తున్నప్పుడు
భవిష్యత్ మహాకవి పద్యంలో గేయంలో
వచనంలో వేణుగానం వినిపిస్తున్నప్పుడు
మధురోహలు ఋతంభరమైన అంతశ్చైతన్యంలో
మహతినీ, కచ్ఛపినీ మ్రోగిస్తున్నప్పుడు
బాపురె – నీ చతురానన చాతుర్యానికి
ప్రక్కనున్న శ్రోతనుగా సహృదయునిగా
కాలాన్ని కరిగించిన ఆ ఘడియలు చిరంజీవులు
ఒక శబ్ద చిత్రం వెనుక కవి పడే వేదన
ఒక శైలీ కల్పనకు రచయిత చేసే సాధన
ఒక మెరుపు కోసం కళ్లు పడే తపన
ఒక వెలుగు కోసం ఆత్మ చేసే శోధన
అన్నీ నీలోనే చూచాను విమర్శకునిగా
అన్నీ మనసారా దర్శించాను రచయితగా
కళాశాలను కళా ప్రయోగశాలగా మార్చిన మిత్రమా !
కళ్లల్లో జ్యోతులు వెలిగించుకొని నడిచాం బ్రదుకుల్లో.

నాలుగునాళ్లు చూడక పోతే నాకోసం బుగులు
నాలుగు కవితలు వినిపించకపోతే తీరని దిగులు
నీవు విదేశాలలో రెక్కలు కట్టుకొని ఎగురుతున్నా
నిండు కవితాచిత్రాలను ఆల్బం కట్టి తెస్తూంటావు.

అందాన్ని చూచి తాత్త్వికంగా ఆలోచించినపుడు
వాస్తవాన్ని గమనించి ఊహాంచలాలలో విహరించినపుడు
సత్యాసత్యాల మధ్య గ్రహయాత్ర సాగిస్తూ
అనంత సత్యాల అంతరార్థాలను అన్వేషిస్తున్నపుడు
'అంతా మన చేతుల్లోనే ఉన్న' దన్న నీతిని
సొంతంగా తెలుసుకొని వచన కవిత లల్లినపుడు
శ్రీకార శిఖరాన్ని శివంగా ఆరోహించినపుడు
ఓంకార మంత్రాన్ని సుందరంగా మననం చేసుకొన్నపుడు
ఆఫీసరువైనా, కలెక్టరువైనా, డైరెక్టరువైనా
అధికారాల అంతస్థుల అంచులపై కేతనంలా ఎగిరినా
రంగు రంగుల చీకట్లలో రాసక్రీడ లాడినా
ఏడు కొండల వాడి పాదాలను మధురంగా తాకినా
ఎకసెక్కేల లలిత గీతాలను చిలిపిగా పాడినా
కవితను నాకు రుచి చూపించకుండా
ఏకాంతంగా కూర్చోలేని మిత్రమా !
ఏ మిచ్చి నీ ఋణం తీర్చుకునేది?

అంతర్జాతీయ బహుమానా లందుకొన్ననాడూ
అకాడమీల ఆదరగౌరవా లంగీకరించిన నాడూ
లలిత కళా తోరణాలను వెలిగించిన నాడూ
రసవత్కవితా సభల్లో తారగా రాణించిన నాడూ
నాడూ – నేడూ – నిన్ను చూస్తూనే ఉన్నాను.

చిత్కళగా మెరిసే నీ చిరునవ్వు నీ ఆత్మకాంతి
చిత్రంగా జాలువారే నీ శబ్దచిత్రం నీ మనోనేత్రం
అంబరాలలో ఎగిరే నీ భావప్రతీక నీ యోగం

నిరాడంబరంగా నిలిచే నీ స్నేహమూర్తి బాపురే.

కవితలు రాయలేక పోయినా ఇన్నాళ్లు నాతో
కలసి మెలసి ఉన్న నీ సౌజన్యం అనంతం !
'జీవియస్' అని పిలిచే నీ మరువలేని చనువుకు
న్యాసంగా ఈ వ్యాసం – నా స్నేహశ్వాసకోశం !!

**–జి.వి. సుబ్రహ్మణ్యం**

# పరస్పరం....

నలుబదేళ్ల మనస్నేహం
నందనంలా విరబూచింది
తెలుగు సాహిత్యసౌరభాలు
లోకమంతటా వెదజల్లింది
నాడు నిజాంకళాశాల ప్రాంగణంలో
నాటిన మనచెలిమికలిమితోట
నేడు శై శిరభయంలేని వసంతాలకోట
మనం స్నేహాన్ని నిర్వచించలేదు
జీవించాం నిరూపించాం
మనం నిశ్శబ్దాన్ని నిందించలేదు
శబ్దాన్ని ప్రేమించాం
మనం అజ్ఞానాన్ని ఈసడించలేదు
విజ్ఞానాన్ని ఆదరించాం
మనం నాస్తికులను గౌరవించే ఆస్తికులం
వివాదాలను విశ్లేషించే వివేకులం
సత్యాన్ని శోధిస్తున్నాం
మానవత్వాన్ని బోధిస్తున్నాం
నేను చూచిన 'రంగురంగుల చీకట్ల'
రహస్యాలు నీ కెరిగించాను
నీవు వ్రాసిన "జీవియస్ వ్యాసాలు"
నాకు అందించావు
మనం ఒకరికి ఒకరం దేవుడిచ్చిన వరం
మనం అంకితమైపోయాం పరస్పరం
అష్టైశ్వర్యాలు అనుభవించకపోయినా
త్రికరణ శుద్ధిసంపదతో జీవిద్దాం.

**–జె. బాపురెడ్డి**

# కృతజ్ఞతలు

నలభైయేళ్లనుండి నా సాహిత్యవ్యవసాయం సాగుతున్నది. క్రొత్త సిద్ధాంతాలు ప్రతిపాదించాను. నవ్యసమన్వయాలను అందించాను. వ్రాసిన ప్రతి వ్యాసంలోనూ, ప్రచురించిన ప్రతి గ్రంథంలోనూ అభినవ సాహిత్య దృక్పథాలను వెలవరిస్తూ వచ్చాను. నా సాహిత్య జీవితం నిరంతర సమాలోచనధార. అందులో వెలువడిన కొన్ని వ్యాసతరంగాలను ఈ సంపుటిలో పొందుపరుస్తున్నాను. సహృదయులు వీటిని సమాదరింప ప్రార్థన.

**ఆప్త మిత్రులు డా॥ జె. బాపు రెడ్డిగారు** స్నేహార్ద్రంగా **'జీవియస్'** అని పిలిచే పిలుపుతోనే ఈ సంపుటి పేరు పెట్టాను. వారికే అంకితం చేస్తున్నాను. ఈకృతి స్వీకారానికి అంగీకరించిన డా॥ జె.బాపురెడ్డి గారికి మనః పూర్వక కృతజ్ఞతాభి వందనాలు. ఈ సంపుటిలోని మొదటి రెండు వ్యాసాలూ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి రజతోత్సవసంచికలో ప్రచురించబడినవి. మూడవ వ్యాసం 'వాఙ్మయి' లో వెలువడింది. వాటిని ఈ సంపుటిలో కూర్చుకోటానికి అంగీకరించిన తెలుగు విశ్వవిద్యాలయంవారికి కృతజ్ఞతలు. నాల్గవవ్యాసం 'తెలుగు' లో వెలువడింది. ఆరవవ్యాసం 'ఉదయం' లో వచ్చింది. వాటిని ఇందులో చేర్చుకున్నాను. అనుమతించిన తెలుగు అకాడమివారికి, 'ఉదయం' దిన పత్రికకు కృతజ్ఞతలు.

'అనుభూతి కవితావాదం' – 'అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు' లో ప్రకటితం. ఈ సంపుటిలో ఆ వ్యాసం కూర్చుకోటానికి అంగీకరించిన వరంగల్, సాహితీ బంధు బృందానికి కృతజ్ఞతలు.

ఈ గ్రంథానికి ముఖచిత్రం ముచ్చటగా సమకూర్చిన మిత్రులు **శ్రీ గోపి** గారికి, గ్రంథాన్ని అందంగా ముద్రించిన విప్ల కంప్యూటర్ సర్వీసెస్ యాజమాని **శ్రీ విజయసేనారెడ్డి** గారికి, కృతి సమర్పణ సభను నిర్వహించిన యువకళావాహిని వారికి, విశేషించి మిత్రులు **శ్రీ వై.కె. నాగేశ్వరరావు, పి.వి.ఎల్. నరసింహారావు, జి.వెంకట రెడ్డి** గారలకు ధ్యనవాదాలు. శ్రీవాణీ ప్రచురణల యజమానురాలు **చి॥సౌ॥సుశీలకు** శుభాకాంక్షలు.

1.3.1993

–జి.వి సుబ్రహ్మణ్యం

# ఇందులో....


| | | |
|---|---|---|
| 1. | తెలుగులో సాహిత్య పరిశోధన: నాడు – నేడు | 1 |
| 2. | తెలుగులో పరిశోధన తీరు తెన్నులు | 68 |
| 3. | ఈ పాతికేళ్ళ సాహిత్య విమర్శ | 94 |
| 4. | తెలుగు సాహిత్య విమర్శలో దేశీయతాన్వేషణ | 109 |
| 5. | అనుభూతి కవితావాదం | 120 |
| 6. | అవిచ్ఛిన్నత – అయిదుసూత్రాల ఏకవాక్యత | 152 |